ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

బుధవారం,ఏప్రిల్,01,2026 | పేజీలు : 8


## అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న

బెజ్జంకి మార్చి 31(ప్రజాదర్బార్):అకాల వర్షంతో మొక్కజొన్న పంట నేలకొరిగింది. మండలంలోని ఎల్లంపల్లికి చెందిన ఎలా రాజేందర్ 5 ఎకరాల మొక్కజొన్న పంటలో సుమారు 2 ఎకరాల మొక్కజొన్న పంట సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి దెబ్బతిందని రైతు ఎలా రాజేందర్ తెలిపారు. మొక్కజొన్న పంట కంకి పాల దశలోనే ఉందని సుమారు 20 రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని రైతు ఈ సందర్భంగా విజప్తి చేశాడు

# మహాలక్ష్మి పథకం చారిత్రక మైలురాయి

**నగర మేయర్ గుండు సుధారాణి -290 కోట్ల ఉచిత ప్రయాణాలతో రూ.10 వేల కోట్ల చార్జీల ఆదా నేపథ్యంలో విజయోత్సవం-రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడ-అత్యధికంగా ప్రయాణాలు చేసిన మహిళలకు సత్కారం**

వరంగల్ ప్రజాదర్బార్ మార్చి 31 మహాలక్ష్మి పథకం రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలవుతున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఈ నెల 29 నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి సుమారు రూ. 10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయిన సందర్భంగా వరంగల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో వరంగల్ బస్ స్టేషన్ ఆవరణలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదతో కలిసి మేయర్ హాజరైనారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మార్చి నెల మహిళల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణాల వల్ల మహిళలు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకుని, తమ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకునే అవకాశం పొందుతున్నారని అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు పట్టణాలకు వచ్చి వ్యాపారాలు నిర్వహించడం, తమ ఉత్పత్తులను విక్రయించడం సులభమవుతోందని, దీని ద్వారా వారి ఆదాయం పెరుగుతోందని వివరించారు. అదేవిధంగా, టెక్స్టైల్ పార్క్లో కేటెక్స్, యంగ్ వన్ వంటి ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నాయని, మహిళలకు అవసరమైన శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ,ి మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ. 10 వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా కావడం ఒక విశేషమని అన్నారు. వరంగల్ జిల్లాలో సుమారు 6 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదై




రూ. 270 కోట్ల ఆదా సాధించామని తెలిపారు. ఈ పథకం పట్ల మహిళల్లో పెరుగుతున్న స్పందనను టికెట్ల వినియోగం స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. జిల్లా పరిధిలో గీసుగొండ, సంగెం మండలాలకు ఒక్కో ఎలక్ట్రిక్ బస్సును కేటాయించి మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. అదనంగా రూ. 200 కోట్ల వ్యయంతో ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఆధునిక ఛార్జింగ్ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అనంతరం అత్యధికంగా బస్సు ప్రయాణాలు చేసిన వివిధ రంగాలకు చెందిన మహిళలను కలెక్టర్, మేయర్ లు శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, డీఆర్ఓ విజయలక్ష్మి,డీఆర్డీఓ రామ్ రెడ్డి, డిపో మేనేజర్ ధరం సింగ్, అసిస్టెంట్ మేనేజర్ నజియా సుల్తానా, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# -గద్వాల పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి:జిల్లా కలెక్టర్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చ్ 31( ప్రజా దర్బార్):2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వా ల మునిసిపాలిటీ బడ్జెట్ సమావేశాన్ని మంగ ళవారం స్థానిక అక్షయ బంకిట్ హాల్లో పుర చైర్ పర్సన్ జయల క్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో పాటు ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సి పల్ ఎన్నికల అనంతరం నిర్వహిస్తున్న మొదటి బడ్జెట్ సమావేశం కావడంతో నూతన కౌన్సిలర్లకు శుభాకాం క్షలు తెలిపారు. గద్వాల మునిసిపాలిటీ ఆస్తిపన్నుల వసూళ్లలో లక్ష్యం కంటే ఎక్కువగానే వసూలు చేయ డంతో పర్ఫార్మెన్స్ గ్రాంట్స్ కు ఎంపిక కావడం జరిగిం దని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అభి నందించారు. ప్రభుత్వం నుంచి గద్వాల మునిసిపాలి టీకి రూ. 8.5 కోట్ల స్టాంపు డ్యూటీ నిధులు రావాల్సి ఉందని, ఇతర ఆదాయ మార్గాల్లో రూ. 23 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనల కట్టుదిట్ట అమలు, పార్కుల నిర్వ హణ, పట్టణ సుందరీకరణ, తదితర అభివృద్ధి పనులు చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమైన జంక్షన్ల వద్ద భారీ ఫ్లెక్సీ లను ఉంచడంతో ఇబ్బందికరంగా ఉందని, ఫ్లెక్సీల తో పాటు ప్లాస్టిక్ నివారణకు కౌన్సిల్లో తీర్మానం చేసి అమలు చేయాల్సిందిగా సూచించారు. మున్సిపాలి టీలో ప్రతి ఉద్యోగి, ఇతర కార్మికులు బయోమెట్రిక్ విధానంలో హాజరు వేయాలని, 280 మంది కార్మికులు ఉ ండడంతో మునిసిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, తాగునీటి వృధాను నివా రించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లా లన్నారు. టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాల న్నారు. గద్వాల మునిసిపాలిటీ దుకాణాల ఆదాయం కూడా పెరిగేందుకు నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించాలని, జనరల్ ఫండ్ సద్వినియోగం చేసుకునేలా ముందుకెళ్లాలన్నారు. మునిసిపాలిటీ అవుట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపు, శానిటేషన్, తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొ న్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు పార్టీలకతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా సహక రించా లన్నారు. గత కౌన్సిల్ సమయంలో గద్వాల పట్టణ అభివృద్ధికి రూ. 18 కోట్ల నిధులను ఖర్చు పెట్టడం జరిగిందని, భవిష్యత్తులోనూ గద్వాల మునిసిపాలిటీకి ఎక్కువ నిధులు వచ్చేలా తన వంతుగా కృషి చేస్తా న్నన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు నిరంతరం వార్డుల్లో తిరు గుతుంటారు కాబట్టి ప్రజల సమస్యలను పరిష్కరిం చేందుకు తమ వంతుగా బాధ్యత తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో సిసి రహదారులు, మురుగు కాలు వలు, వీధిదీపాలు, తాగునీరు వంటి మౌలిక వసతుల ను పూర్తిస్థాయిలో కల్పించడమే ధ్యేయంగా తన వంతుగా సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. మునిసిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు నిబద్ధతతో, పారదర్శకంగా పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంతకుముందు గద్వాల మున్సిపాలిటీ బడ్జెట్ ప్రతులను జూనియర్ అకౌంట్స్ అధికారి రాజు చదివి వినిపించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వాల మున్సిపాలిటీకి ఆస్తి, నీటి పన్నులు, ట్ర వివిధ నిధులు, తదితర రూపాల్లో మొత్తం రూ. 24.84 కోట్ల అంచనా ఆదాయాన్ని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ బిల్లుల చెల్లింపు, ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు, ఇంజనీరింగ్ విభాగం ఖర్చులు, సాధారణ పరిపాలన వ్యయం, తదితర మొత్తం అంచనా ఖర్చు రూ. 27.56 కోట్లుగా ప్రస్తావించారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు కలెక్టర్ ను సన్మానించారు. అలాగే పదవీ విరమణ పొందుతున్న మున్సిపాలిటీ కార్మికుడు వెంకటరాజును కలెక్టర్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మా నించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోని 11వ వార్డును పరిశీలించిన గ్రామ సర్పంచ్



మల్దకల్ మార్చి 31( ప్రజా దర్బార్):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలోని ఉప్పరి గేరు లో డ్రైనేజీ లేనందు వల్ల వర్షం నీరు దొడ్లలోకి వెళ్లి నిల్వ ఉండడం వలన మురుగు పేరుకుపోయి చెడు వాసన మరియు దోమల వల్ల అక్కడ నివసిస్తున్న ప్రజలు ఇబ్బం దులు పడుతున్న విషయం 11వా ర్డు మెంబెర్ సాయికృష్ణ సర్పంచ్ వారి దృష్టికి సమస్యను తీసుక రావడం తో సర్పంచ్ స్పం దించి నేడు మార్నింగ్ ఆ ఏరియాను పరిశీలించి త్వర లో మీ సమస్యను పరిస్కరిస్తాను అని చెప్పడం జరి గింది. అలాగే ప్రజలు పలు సమ స్యలను సర్పంచ్ కి చెప్పడం జరి గింది. సర్పంచ్ సానుకూ లంగా స్పందించి వారి సమస్యలను పరిస్కరిస్తాను అని చెప్పడం జరి గింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉ ప సర్పంచ్ నర్సిం హులు, 11వ వార్డు నంబర్ సాయికృష్ణ, పరుశ రాము డు, రాముడు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వడగళ్ల వాన వల్ల భారీ పంట నష్టం 500 ఎకరాల్లో మొక్కజొన్న, మిర్చి, పత్తి పంటలు నష్టం.

మహాదేవపూర్ ప్రజాదర్బార్, మార్చి 31,కాటారం సబ్ డివిజన్ వ్యాప్తంగా తెల్లవారుజామున మూడు గంటలకు కురిసిన భారీ గాలి దుమారంతో కురిసిన వర్షానికి మహాదేవపూర్ మండలంలోని సంద్రుపల్లి గ్రామంలో దాదాపు 25 మంది రైతులు 100 ఎకరాలలో వేసిన మొక్కజొన్న పంట 75 శాతం నేలకొరిగింది. ఇంకా ఇతర ప్రాంతాలలో కోత కోసిన మిర్చి పంటపై తార్పాల్ కప్పకపోవడంతో రాత్రి కురిసిన భారీ వర్షానికి మిర్చి కొట్టుకొని పోవడం జరిగింది. పత్తి కూడా ఈ వర్షం వల్ల నల్లగా మారుతుందని రైతులు తెలిపారు. వెంటనే ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేసి పంట నష్టం చెల్లించాలని సంద్రుపల్లి రైతులు కోరుతున్నారు. దీనిపై సర్పంచ్ గురుసింగ బాపు మాట్లాడుతూ అందరూ కౌలు రైతులే కాబట్టి మా సంద్రుపల్లి గ్రామంలో జరిగిన మొక్కజొన్న పంట నష్టానికి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



# ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులే మిన్న సాటి వారికి సేవ చేయటమే నా లక్ష్యం -బోయ ప్రసాద్

సత్తుపల్లి మార్చి 31 ప్రజాదర్బార్ న్యూస్ ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులేమిన్న ఇదే అక్షరాల సత్యం. డబ్బు ఉన్నప్పుడు సహాయం చేయటం చాలా గొప్ప విషయం కానీ ,లేని సమయంలో కూడా సహాయం చేయటం గొప్పవారి లక్షణం. తనకంటూ ఎటువంటి ఆస్తి పాస్తులు లేకపోయినా సమాజానికి సేవ చేయటం తన లక్ష్యంగా ఎంచుకుని,భరణిపాడు గ్రామంలో పాస్టర్ బోయ ప్రసాద్ ఆ గ్రామంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్నల్ని పొందుతున్నాడు. గత మూడు సంవత్సరాల నుండి తనకున్న దాంట్లో సహాయం చేస్తూ ప్రజలకు ఏదైనా చేయాలని ఆశయంతో ఆయన పని చేస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొని కూడా ఎటువంటి ఉద్యోగాలు ఆశించకుండా సమాజానికి సేవ చేయడానికి గొప్ప మార్గం ఎంచుకొని, భరణిపాడు గ్రామంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. సేవ చేయటానికి ఉన్నత మార్గం దేవుని సేవే అని ఎంచుకొని దేవుని యొక్క అడుగుజాడల్లో నడుచుకుంటూ, అనేకమందికి సహాయం చేస్తూ తన జీవితాన్ని గడుపుతున్నారు. గ్రామంలోని వితంతులకు చీరలు అలాగనే వృద్ధులకు





దుప్పట్లు పంచుకుంటూ తన ఉన్నత స్వభావాన్ని చాటుకున్నారు.. అంతకు ముందు గ్రామంలో త్రాగునీటి సమస్య ఉండంగా గ్రామంలో త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు బోరు బావి తవ్వించారు. వేసవికాలంలో ప్రజల అవసరాలు దృష్టి మనసులో ఉంచుకొని చలివేంద్రశ ఏర్పాటు చేశారు. ఇప్పుడు కొత్తగా స్త్రీలను దృష్టిలో ఉంచుకొని వారికి ఏదైనా ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో సోదరీమణులకు ఆరు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహాయం చేయటం గొప్ప భాగ్యమని ,ఎదుటివారికి సహాయం చేయడంలో నా ఆలోచనలు ఎప్పుడూ ఉంటాయని,ఏదైనా తనకున్నప్పుడు తనకున్న దాంట్లో అనేకులు సహాయపడటానికి ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. దేవుని కృపలో నేను సంతోషంగా ఉండాలని నాతో పాటు అందరికి సంతోషం కలగాలని ,సమాజం బాగుండాలంటే అందరూ సంతోషంగా ఉండాలని చెప్పికొచ్చారు. పేదలకు అవసరమైన విషయం లో తనకున్న దాంట్లోనే ఏదో కొంత సహాయం చేస్తే తనకు ఆ రోజు ఆనందంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. అందరూ బాగుండాలని అందులో నేను కూడా ఉండాలని ఆయన మీడియా ముందు చెప్పుకొచ్చారు.

# ఎల్లమ్మ అమ్మవారి దయతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారాలి: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక మార్చి 31(ప్రజా దర్బార్) దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ ఉత్సవాల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లమ్మ అమ్మవారి దయతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకా క్షించారు. అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ప్రార్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉప కాలువలను పూర్తి చేసి బీడు భూములు సస్యశ్యామలం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అందుకు ఎల్లమ్మ తల్లి కరుణ చూపాలని కోరారు. అలాగే ఎల్లమ్మ అమ్మవారి అపార కృపతో ప్రజలందరూ ఐశ్వర్యం, ఆరోగ్యం, ఆనందంతో నిండిన జీవితం గడపాలని, ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మైనర్‌ల వాహనాలపై పోలీసుల కఠిన చర్యలు గట్టుప్పల్‌లో ప్రత్యేక డ్రైవ్ -- మైనర్‌లపై నిఘా

## తల్లిదండ్రులకు కౌన్సెలింగ్, జరిమానాలు విధింపు

గట్టుప్పల్, మార్చి 31:ప్రజాదర్బార్ నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్‌లు వాహనాలు నడపడం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా రోడ్లపై తనిఖీలు చేపట్టి, వాహనాలు నడుపుతున్న మైనర్ బాలురను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మైనర్‌ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కఠినంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. చిన్న వయస్సులోనే వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టం, చట్టపరమైన పరిణామాలు గురించి వారికి వివరించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పోలీస్ అధికారులు సూచించారు. ఎస్ఐ సంజీవ రెడ్డి




మాట్లాడుతూ, మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలను ఉదాహరణగా చూపిస్తూ, తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.అదేవిధంగా మోటార్ వాహన చట్టం నిబంధనల ప్రకారం మైనర్ పిల్లల తల్లిదండ్రులపై జరిమానాలు విధించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# జంబుల్ దారి గ్రామంలో సీసీ రోడ్ పనులకు శ్రీకారం



వాంకిడి ప్రజా దర్బార్ మార్చి 31 వాంకిడి మండలం లోని జంబుల్ దారి గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రధాన వీధిలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ రహదారి పనులకు అనుమతి లభించడంతో మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొము రం పవన్ కొబ్బరికాయ కొట్టి పనులను అధికారికంగా ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి ఈ రహ దారి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురునులే నారాయణ, యూత్ మండల్ ప్రెసిడెంట్ ఉప్పుల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ డికొండ మహేష్, ఉప సర్పంచ్ విట్టల్, పంచాయతీ కార్యదర్శి సత్యానారాయణ, కరోబార్ హరిదాస్, గ్రామ పెద్దలు కొమరం మధుకర్, వేలాది మధుకర్, అర్క లింబరావ్, అర్క బుజ్జిరావు, ఆత్రం వెంకీ, వేలాది బిక్కు పాల్గొన్నారు.

## తెలంగాణ పల్లెలకు కేంద్రం తీపి కబురు..

# రూ.247 కోట్ల పంచాయతీ నిధులు విడుదల

కొత్తూరు, మార్చి 31 (ప్రజా దర్బార్): తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల బలోపేతానికి రూ. 247.94 కోట్ల నిధులను విడుదల చేస్తూ కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత అన్‌టైడ్ గ్రాంట్స్ కింద ఈ నిధులను కేటాయించింది. తెలంగాణతో పాటు మరో ఐదు రాష్ట్రాలకు కలిపి మొత్తం రూ. 1,500 కోట్లకు పైగా నిధులను కేంద్రం విడుదల చేసింది.కేంద్రం విడుదల చేసిన ఈ నిధుల ద్వారా తెలంగాణవ్యాప్తంగా ఉన్న దాదాపు 12,600 గ్రామ పంచాయతీలకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఇవి అన్‌టైడ్ గ్రాంట్స్ కావడంతో, స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభలు నిర్ణయించిన ప్రాధాన్యత పనులకు ఈ నిధులను ఖర్చు చేసే వెసులుబాటు ఉంటుంది. గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, మురుగునీటి కాల్వల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు, శ్మశాన వాటికల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులు ఊతమివ్వనున్నాయి. అయితే ఈ నిధులను కేవలం అభివృద్ధి పనులకే వాడాలని, సిబ్బంది జీతాలు లేదా కార్యాలయ నిర్వహణ ఖర్చులకు వినియోగించరాదని కేంద్రం స్పష్టమైన నిబంధనలు విధించింది.ఈ విడతలో అత్యధికంగా మహారాష్ట్రకు రూ. 800 కోట్లు కేటాయించగా.. రాజస్థాన్‌కు రూ. 315.61 కోట్లు విడుదలయ్యాయి. ఉత్తరాఖండ్‌కు రూ. 91.31 కోట్లు, మేఘాలయకు రూ. 49.20 కోట్లు అందాయి. తెలంగాణకు కేటాయించిన రూ. 247.94 కోట్లు రాష్ట్రంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు దోహదపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్రం ఈ గ్రాంట్లను నేరుగా స్థానిక సంస్థల ఖాతాల్లోకి మళ్లిస్తోందని చెప్పారు.గతంలో నిధుల వినియోగంలో జరిగిన జాప్యం, మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో కేంద్రం ఇప్పుడు కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. ప్రతి పైసా ఆడిట్ కావాలని, గ్రామ పంచాయతీలు తమ అభివృద్ధి ప్రణాళికలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు



చేయాలని సూచించింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ నిధులను సకాలంలో పంచాయతీలకు చేరవేసి, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. పల్లె ప్రగతిలో ఈ నిధులు కీలక పాత్ర పోషించనున్నాయి. కాగా, గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగ్గా.. పల్లెల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. దాదాపు రెండేళ్లు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉండగా.. పాలకవర్గం కొలువుదీరటంతో అభివృద్ధి పనులు స్పీడ్‌గా కొనసాగుతున్నాయి..

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



మహబూబ్ నగర్ ప్రతినిధి ప్రజా ధర్బార్ మార్చి 31:రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు చట్టాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాలు చేయడం, అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల రక్షణ, న్యాయవాదుల రక్షణ వంటి చట్టాలు చేయడం అభినందనీయమని, అయితే చాలా కాలంగా తాము అడుగుతున్న జర్నలిస్టుల రక్షణ చట్టం చేయకుండా విస్మరించడం, జర్నలిస్టుల పట్ల తీవ్ర వివక్ష చూపడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం తమ అనుబంధ యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) చాలా కాలంగా పోరాడుతుందని, అదే విధంగా రాష్ట్రస్థాయిలో ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఇప్పటికే చత్తీస్ ఘడ్ లో జర్నలిస్టుల రక్షణకు చట్టం చేశారని, అదేవిధంగా మహారాష్ట్రలో ఇలాంటి చట్టం వచ్చిందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో జర్నలిస్టుల రక్షణ కోసం ఇలాంటి చట్టాలు తీసుకురావడాని అధ్యయన కమిటీలు వేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలకంటే ఎక్కువ పోరాడిన జర్నలిస్టులను గత ప్రభుత్వం తీవ్ర వివక్షతో విస్మరించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అవలంభించి వైఖరినే అవలంభిస్తున్నదని ఆయన విమర్శించారు. మొన్నటి రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూపాయి కేటాయింపులు లేవు, ఇండ్ల స్థలాల్లేవు, పెన్షన్ లేదు, పత్రికలకు రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ లేవు, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులు లేవని అన్నారు. జర్నలిస్టులను వారి కుటుంబాలను పాలకులు పూర్తిగా విస్మరించడం సరైంది కాదని, ఇది ప్రభుత్వానికే మంచిది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ వైఖరి పట్ల ఇతర ప్రధాన జర్నలిస్టు సంఘాలు కిమ్మనకపోవడం విచారకరమని అన్నారు. గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యానికి పట్టింపులేదు

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 31:ఐటీసీ కర్మాగారంలో శ్రమను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికుల సమస్యలంటే ఐటీసీ యాజమాన్యానికి పట్టింపులేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎస్కో.యాకూ బ్పాషాలు మండిపడ్డారు. ఐటీసీ ఎదుట గత 6 రోజులుగా కార్మిక హక్కులను కాపాడాలని, సమస్యలు పరిష్కరించాలని నిరసనలు చేస్తున్నా కనీసం ఐటీసీ యాజమాన్యం కార్మికుల ఇబ్బందులను గుర్తించడం లేదని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనను ఎంతవరకైనా తీసుకుపోతామని హెచ్చరించారు. 6వ రోజు దీక్షలో కాంట్రాక్టు కార్మికులు దారా రాము, ఈతకోటి జాన్సన్, చామకూరి నవీన్ లు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన వార్డుమెంబర్ కొమరం సావిత్రి సంఘీభావం తెలిపి కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ రిలేదీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు సింగారపు సతీష్, కందాల వెంకటరెడ్డిలతో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు.సహకరించాలి

ములుగు,మార్చి 31(ప్రజాదర్బార్): 2025-26 ఆర్థిక సంవత్సరం నేటితో ముగిసినందున ములుగు మున్సిపాలిటీ ఆస్తి పన్ను డిమాండ్ మొత్తం 1.27 కోట్లు కాగా 90 లక్షలు వసూలుతో 72 శాతంతో 15 వ ఆర్థిక సంఘం నిధులకు అర్హత సాధించడం జరిగింది. మునిసిపాలిటీ అభివృద్ధికి పన్నులు ప్రధాన ఆదాయ వనరు, ప్రతి పౌరుడు తన బాధ్యతగా గృహ పన్ను మరియు ఇతర పన్నులను సమయానికి చెల్లించాలి. వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసం లో పన్నులు చెల్లించే వారికి 5 శాతం రాయితీ లభిస్తుంది. ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ములుగు పట్టణ అభివృద్ధికి సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## చికెన్ వేస్టేజ్ తో చేపల పెంపకం



వేములపల్లి మార్చి 31 (ప్రజాదర్బార్): వేములపల్లి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న అన్నపరెడ్డిగూడెం గ్రామ శివారులో ఓ రైతు తన పొలంలో చేపలను పెంచడానికి చెరువులను తొవ్వించాడు. ఈ చెరువులలో చేపలను పెంచుతూ చికెన్ వేస్ట్ ను వాటికి ఆహారంగా వేస్తున్నాడు. ఈ తతంగం ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం అటువైపు జాడే లేరని పలువురు గుసగుసలాడుతున్నారు. ఈ చెరువుకు చికెన్ వేస్టేజ్ హైదరాబాదు నుండి కొన్ని వాహనాలలో తీసుకువచ్చి ఎటువంటి బాయిల్డ్ చేయకుండానే చెరువులో చేపలకు మేతగా వేస్తున్నారు. ఇలా చేపలను పెంచడం వల్ల ఈ చేపలను తినేవారికి ఆరోగ్య సమస్యలు మెండుగా వస్తాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చికెన్ వేస్టేజ్ వేసి చేపలను పెంచుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కల్యాణోత్సవం, బోనాల ఊరేగింపు



దౌల్తాబాద్ మార్చి 31(ప్రజా దర్బార్) దౌల్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం సందర్భంగా బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదా య బద్ధంగా అలంకరించిన బోనాలతో శోభాయాత్రగా పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల నృత్యాలు ఊరేగింపుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ రేణుక--జమదగ్నిల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలారం బండి కూడా ఘనంగా నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిశాయి.



## 13వ వేతన ఒప్పంద కాలం ముగిసింది...
# పెండింగ్ సమస్యలు పరిష్కారం కాలేదు
### -ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటీసీలో కార్మికుల నిరసన

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 31: కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... 13వ వేతన ఒప్పంద కాలం ముగిసినా ఆ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం ఐటీసీ కర్మాగారంలో అడ్మిన్ బ్లాక్ వద్ద కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలో రాసుకున్న పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించడంతో పాటు 14వ వేతన ఒప్పందంలో రూ.22వేలు వేతన ప్యాకేజీతో పాటు 100శాతం మెడికల్, 12లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ సాధించాలని, 12వ వేతన ఒప్పందంలో రాసిన విధంగా బదిలీ కార్మికులకు సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ విధానం చేపట్టాలని యాజమాన్యాన్ని



డిమాండ్ చేశారు. 13వ వేతన ఒప్పందాన్ని ఇన్స్టీం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు సంఘం ఆ వేతన ఒప్పందంలో రాసుకున్న సమస్యలను నేటికీ పరిష్కరించలేదని ఇది ఆ సంఘం బాధ్యతా రాహిత్యమేనన్నారు. మెడికల్ విషయంలో ఏ మాత్రం తేడాలు వచ్చినా కార్మికులు తీసుకునే నిర్ణయాలకు యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సిందేనని హెచ్చరించారు. త్వరితగతిన పెండింగ్ సమస్యలను పూర్తిచేసి కార్మికులకు అవసరమైన నూతన క్వార్టర్లు తదితర బెనిఫిట్స్ కల్పించాలని, 30 అంశాలపై నిరసన చేపట్టడం జరిగిందని, ఈ అంశాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులతో పాటు కార్మిక సంఘాల నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పరిపాలనలో తనదైన ముద్ర వేసిన అధికారి మురళీధర్ రావు
## - ఘనంగా ఏవో మురళీధర్ రావు పదవి విరమణ వేడుకలు

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 31. కలెక్టర్ కార్యాలయంలో తలమానికమైన పరిపాలన అధికారి పదవికి వన్నె తెచ్చిన మురళీధర్ రావు అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన ఆర్ మురళీధర్ రావు ఆత్మీయ పదవి విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మురళీధర్ రావు సిన్సియర్, రెస్పాన్సిబుల్ అధికారి అని, విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత, కర్తవ్యం ఇతర ఉద్యోగుల కు ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. రెవెన్యూ శాఖలో 30 సంవత్సరాలు ప్రజలకు విశిష్ట సేవలు అందించడంలో ఆయన విధులు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, పారదర్శకతతో పనిచేస్తూ, కార్యాలయ పనితీరును మెరుగుపర్చడంలో కీలకంగా



వ్యవహరించారని అన్నారు. ఇలాంటి అంకితభావంతో పనిచేసే అధికారుల వల్లే పరిపాలన వ్యవస్థకు మరింత గౌరవం, విశ్వాసం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మురళీధర్ రావును పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్ టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి షఫీ సర్కార్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు శంకరయ్య, అధికారులు, సిబ్బంది పదవీ విరమణ చేసిన మురళీధర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## చాందా-టి గ్రామంలో 'సాయి వినాయక ఇండస్ట్రీస్' ప్రారంభం..
### యూనిట్‌ను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి31: ఆదిలాబాద్ గ్రామీణ మండలం చాందా-టి గ్రామంలో ప్రధాన మంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద ఏర్పాటు చేసిన 'సాయి వినాయక ఇండస్ట్రీస్' యూనిట్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి పరిశ్రమను అధికారికంగా ప్రారంభించారు. పారిశ్రామికవేత్త రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ యూనిట్‌కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రామ్‌నగర్ శాఖ ఆర్థిక సహాయం అందించింది. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. వంటి కేంద్ర ప్రభుత్వ పథ కాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరిం చడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజీబీ బ్రాంచ్ మేనేజర్ మధుసుధన్, సీనియర్ మేనేజర్అరుణ్ కుమార్, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



## నేటి నుంచి టోల్ గేట్లలో

# నగదు చెల్లింపులు పూర్తిస్థాయి నిషేధం




కొత్తూరు, మార్చి 31 (ప్రజా దర్బార్): దేశవ్యాప్తంగా టోల్ విధానంలో కీలక మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నేటి నుంచి జాతీయ రహదారులపై ఉన్న టోల్ గేట్లలో నగదు చెల్లింపులను పూర్తిగా బంద్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై టోల్ చెల్లింపులు పూర్తిగా డిజిటల్ విధానంలోనే జరగనున్నాయి. టోల్ గేట్ల వద్ద వాహనదారులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తుండటంతో పాటు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సమస్యలకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. డిజిటల్ చెల్లింపుల ద్వారా టోల్ వసూలు చేయడం వల్ల వాహనాల రాకపోకలు వేగవంతం అవుతాయని, ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని అధికారులు పేర్కొన్నారు. కొత్త నిబంధనల ప్రకారం, వాహనదారులు టోల్ చెల్లింపుల కోసం తప్పనిసరిగా ఫాస్టాగ్ (ఫాస్ధాగ్) లేదా ఫోన్ పే వంటి డిజిటల్ పేమెంట్ యాప్‌లను వినియోగించాల్సి ఉంటుంది. నగదు చెల్లింపులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఫాస్టాగ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా అమల్లో ఉన్నప్పటికీ, కొన్ని టోల్ గేట్లలో నగదు చెల్లింపులు కొనసాగుతున్నాయి. అయితే నేటి నుంచి ఈ వెసులుబాటును పూర్తిగా తొలగించనున్నారు. ఫాస్టాగ్ లేని వాహనదారులకు జరిమానాలు విధించే అవకాశముందని కూడా కేంద్రం కూడా ఇప్పటికే హెచ్చరించింది. డిజిటల్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. వాహనదారులు ముందుగానే తమ ఫాస్టాగ్ ఖాతాలను రీచార్జ్ చేసుకుని, డిజిటల్ చెల్లింపులకు సిద్ధంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## లక్ష్మణ్‌కు రూ.60 వేల ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బండి గోపాల్ యాదవ్

శంషాబాద్ మార్చి 31(ప్రజాదర్బార్):- ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక పెద్ద ఆసరాగా నిలుస్తోంది, అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఈ నిధి ద్వారా తక్షణ సహాయం అందుతోంది. శంషాబాద్ మండల పరిధిలోని నవోదయ కాలనీ బీసీ హాస్టల్‌కు చెందిన లక్ష్మణ్‌కు రూ. 60,000 ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరై, ఈ సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మరియు శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి అవసరంలోనూ ప్రజలకు అండగా నిలబడటం తమ బాధ్యత అని పేర్కొన్నారు.



## మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం:ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 31. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో 290 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసి, సుమారు పదివేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న రాష్ట్ర మహిళా సోదరీమణులను అభినందిస్తూ భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళలపై ఉన్న ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, వారి స్వేచ్ఛాయుత ప్రయాణాలకు మరింత సౌలభ్యం కలిగిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్యా అవకాశాలను సులభంగా పొందగలుగుతున్నారని వివరించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆర్టీసీ సేవలను వినియోగించడం వల్ల సంస్థకు కూడా ఆదాయం పెరిగిందని, ఇది ప్రభుత్వం మరియు ప్రజలకు రెండింటికీ లాభదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. అనంతరం మహిళలకు శాలువలతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ గారు, వైస్ చైర్మన్ శ్రీ అంబాల శ్రీనివాస్ గారు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్ షిప్ 2025 - 26 అందుకున్న సుతారి ఇంద్ర నీల్



ములుగు, మార్చి 30(ప్రజాదర్బార్): రిలయన్స్ ఫౌండేషన్ వారు అందించే జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్ షిప్ 2025-2026 సంవత్సరానికి గాను ములుగు జిల్లా కేంద్రం దుర్గానగర్ కు చెందిన సుతారి ఇంద్రనీల్ ఎంపికయ్యారు. ఇంద్రనీల్ ములుగు ప్రాంతానికి సుపరిచితుడైన వృక్షశాస్త్రవేత్త, కేన్ మాన్ అఫ్ తెలంగాణ డా. సుతారి సతీష్ - స్వప్న ల కుమారుడు. ప్రస్తుతం యూనివర్సిటీ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ ఉస్మానియా యూనివర్సిటీ యందు సి ఎస్ ఈ (బి టెక్) మొదటి సంవత్సరం చదువుతున్న తనకు, మెరిట్ స్కాలర్షిప్ సంవత్సరానికి 50 వేల చొప్పున, కోర్సు మొత్తానికి 2 లక్షల రూపాయలు రిలయన్స్ ఫౌండేషన్ వారు అందించనున్నారు. జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్ షిప్ పొందిన ఇంద్రనీల్ ను యూనివర్సిటీ ప్రొఫెసర్ లు, అధికారులు, తోటి సహచర విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## స్టడీ హాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం - మంత్రి వివేక్

- నాచారం, మార్చి 31( ప్రజాదర్బార్ ) పోటీ పరీక్షలకు చదువు కునే విద్యార్థుల సౌకర్యార్థం స్టడీ హాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కాప్రా డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ, వీధి నెం. 1, ప్లాట్ నెం. 105లో గౌడ రాధ గారు, గౌడ రవి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాధా స్టడీ హాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు ఽ భూగర్భశాస్త్ర శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకట స్వామి, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ లతో హాజరై స్టడీ హాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న బొంతు శ్రీదేవి యాదవ్ మంత్రి కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి కోస్గి సీఐ సైదులు

కొత్తపల్లి, మండల్ మార్చి 31 (ప్రజా దర్బార్ )కొత్తపల్లి: జిల్లా, ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మంగళవారం,రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణ నష్టాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీసు శాఖ చేపట్టిన, మూడో విడత కార్యక్రమంలో భాగంగా.మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు మరియు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కోస్గి సీఐ సైదులు, ఎస్సై విజయ్ కుమార్ లు మాట్లాడుతూ... వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో తలకు గాయాలు తగిలి ప్రాణాలను రక్షించుకోవచ్చని చెప్పారు. వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం అంతే ముఖ్యమని




సూచించారు.అలాగే, మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల భద్రత దృష్ట్యా రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు, వాహనదారులు పాల్గొన్నారు.

# సామల లక్ష్మీనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



అల్వాల్, మార్చి 31 (ప్రజాదర్బార్) : కాలనీ ప్రజలకు సౌకర్యం కల్పించేలా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుడిమెళ్ళ మల్లికార్జున్ తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సహకారంతో 189వ డివిజన్ కౌకూర్ సామల లక్ష్మీ నగర్ కాలనీలో మంగళవారం పార్క్ రోడ్డును 4 మీటర్ల నుంచి 6 మీటర్లకు విస్తరించే సీసీ రోడ్డు పనులను ఆయన పర్యవేక్షించారు. ప్రజల వినతికి స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు పనులు చేపట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో చెరువు మట్టి అక్రమ తవ్వకాలు

పజాదర్బార్ /ఆత్మకూర్ ఎస్: మండల పరిధిలోని నెమ్మికల్ పోల్కమ్మకుంట చెరువులో గత మూడు రోజులుగామళ్ళీ యదేచ్ఛగా చెరువు మట్టి అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నట్లు స్థానికులు మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. గత 15 రోజులుగా పోల్కమ్మకుంట నుండి ఇందిరమ్మ ఇళ్లకు మట్టి తరలిస్తున్నామంటూ చెబుతూ గ్రామానికి చెందిన 15 ట్రాక్టర్లు జెసిబి తో చెరువులో భారీగా తవ్వకాలు చేపట్టి పరిసర ప్రాంతాల్లోని ఫంక్షన్ హాల్ లకు వెంచర్లకు విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. గత వారం రోజుల క్రితం అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు చెరువును సందర్శించి నిఘా పెట్టడంతో కొద్ది రోజులు మట్టి అక్రమ తరలింపు ఆపిన ట్రాక్టర్లు మళ్ళీ మూడు రోజులుగా రాత్రి వేళల్లో చెరువు నుండి మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు. ఇందులో కొందరు అధికారులు మట్టి తవ్వకాల వారి వద్ద ముడుపులు తీసుకొని చూసి చూడనట్లు ఉ





ంటున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. చెరువుమట్టి తవ్వకాలను సంబంధిత అధికారులు అరికట్టి తవ్వకాలు చేస్తున్న ట్రాక్టర్లు జెసిబిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా చెరువు మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటాం. తహసిల్దార్ అమీన్ సింగ్. నెమ్మికల్ పోల్కమ్మ కుంటలో అక్రమంగా రాత్రివేళ అనుమతులు లేకుండా చెరువు మట్టి తవ్వకాలు చేపడుతున్న ట్రాక్టర్లు జెసిబిలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ అమీన్ సింగ్ తెలిపారు.

# హనుమాన్ విజయోత్సవ ర్యాలీలపై శాంతి కమిటీ సమావేశం

అల్వాల్, మార్చి 31 (ప్రజాదర్బార్) : హనుమాన్ విజయోత్సవ ర్యాలీలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలని అల్వాల్ ఎస్ హెచ్ ఓ ప్రశాంత్ తెలిపారు. రానున్న హనుమాన్ విజయోత్సవ ర్యాలీల నేపథ్యంలో మంగళవారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ర్యాలీ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ర్యాలీల మార్గాల ఏర్పాట్లు, చట్టం – శాంతి భద్రత పరిరక్షణ, అనుమతించిన సమయాల పాటింపు, శబ్ద నియంత్రణ, పోలీసులతో సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ర్యాలీలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రతినిధులు, నిర్వాహకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపాలిటీ20 26-27 ఏడాదికి100.87కోట్ల బడ్జెట్.

## -- మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలి--ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు






భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 31.భూపాలపల్లి మున్సిపాలిటీ 2026 27 ఏడాదికి 100 పాయింట్ 80 కోట్ల బడ్జెట్ రూపొందించినట్లు బడ్జెట్ సమావేశంలో ప్రకటించారు మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ బడ్జెట్ సమీక్ష సమావేశం చైర్మన్ బుర్ర కొమురయ్య అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అందరూ సమిష్టిగా పాటుపడాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించి మరింత అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. 2025 26 సంవత్సరంలో ఖర్చు చేసిన వివరాలను మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ అకౌంట్స్ అధికారి సభ్యులకు వివరంగా తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




# తిరుమలగిరి మున్సిపాలిటీ రెండో వార్డులో మురికి కాలువ శుభ్రం చేయిస్తున్న కౌన్సిలర్ : జక్కుల రమేష్

ప్రజాదర్బార్ /తిరుమలగిరి మార్చి 31 మున్సిపాలిటీ 2వ వార్డ్ పరిధిలో మురికి కాలువల గత కొద్ది రోజులుగా శుభం చేయక చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు నిలయంగా మారింది. దీంతో వార్డ్ ప్రజలు కౌన్సిలర్ జక్కుల రమేష్ దృష్టికి తీసుకెళ్లగా కౌన్సిలర్ స్వయంగా దగ్గరుండి మురికి కాలువను శుభ్రం చేయడంతో పాటు కంపచెట్లను తొలగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పయ్యంల వెంకన్న, మెడబోయిన అంజయ్య తదితరులు పాల్గొనడం జరిగినది



# దేశవ్యాప్తంగా సిమెంట్ ధరల షాక్...
# నేటి నుంచి బస్తాకు రూ.50 వరకు పెరుగుదల!



కొత్తూరు, మార్చి 31 (ప్రజా దర్బార్): దేశవ్యాప్తంగా సిమెంట్ ధరలు నేటి నుంచి పెరగనున్నట్లు సమాచారం అందుతోంది. సిమెంట్ కంపెనీలు బస్తాకు రూ.30 నుంచి రూ.50 వరకు ధరలను పెంచనున్నట్లు డీలర్లకు తెలియజేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇవాళ అనేక ప్రాంతాల్లో సిమెంట్ బుకింగ్స్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వ్యాపార వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకు పాత ధరలకే బుకింగ్‌లు కొనసాగినప్పటికీ, నిన్నటి వరకే ఆ అవకాశాన్ని పరిమితం చేసినట్లు సమాచారం. నేటి నుంచి కొత్త రేట్లు అమల్లోకి రానుండగా, ప్రముఖ కంపెనీల సిమెంట్ ధర బస్తాకు సుమారు రూ,360 వరకు చేరుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ధరల పెరుగుదల నిర్మాణ రంగంపై ప్రభావం చూపే అవకాశముందని, ముఖ్యంగా గృహ నిర్మాణం చేపడుతున్న సామాన్య ప్రజలకు అదనపు భారం పడే పరిస్థితి ఏర్పడనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన:జిల్లా కలెక్టర్

## ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో
## 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (ప్రజాదర్బార్): ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్టీసీ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, డీఆర్డీఓ మధుసూదన రాజు, మెప్మా అధికారి విజయ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జైనూర్లో ట్రాన్స్‌జెండర్ల
# సంక్షేమానికి ముందడుగు



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 31:ట్రాన్స్‌జెండర్ సమాజానికి గౌరవప్రదమైన జీవితం కల్పించాలనే లక్ష్యంతో ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం జైనూర్ మండల కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు.సంస్థ అధ్యక్షుడు ఆడ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్ల కోసం జైనూర్ మండలంలో ప్రత్యేకంగా షెల్టర్ హోమ్ ఏర్పాటు చేయడానికి కృషి జరుగుతోందని తెలిపారు. ఇది వారి భద్రత,నివాసం మరియు జీవనోపాధికి తోడ్పడే ముఖ్యమైన అడుగని పేర్కొన్నారు.అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి శిక్షణలు, ఆర్థిక సహాయం వంటి అవకాశాలపై విపులంగా వివరించారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ట్రాన్స్‌జెండర్లు ఆత్మ నిర్భరంగా ఎదగాలని పిలుపునిచ్చారు.సమాజంలో ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన స్థానం కల్పించడం, వారికి మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు అందించడం అత్యంత అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్,సిర్పూర్ యు, లింగాపూర్ మండలాలకు చెందిన ట్రాన్స్‌జెండర్లు సభ్యులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు

## 22వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలి



భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మార్చి 31.భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు అభివృద్ధికి ప్రత్యేక చూపాలని కౌన్సిలర్ బుర్ర రమాదేవి సదానందం ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. గణేష్ చౌక్ ప్రాంతం గతంలో బస్టాండ్ ఉండగా ఎంతో అభివృద్ధి గా ఉండి వ్యాపారం బాగా ఉండేదని అన్నారు. ఈ ప్రాంతంలో ఆర్టీవో కార్యాలయం గ్రీన్స్ మార్కెట్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వంటి ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అన్నారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అభివృద్ధికి బాటలు వేస్తా హామీ ఇచ్చారు.

## గూడమామడలో అభివృద్ధి పనులకు శ్రీకారం

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్: మార్చ్ 31 కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని గూడమామడ గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఉపాధి హామీ నిధులతో ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో మంజూరైన రూ.4 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను సోమవారం సర్పంచ్ కుమ్ర యశోద కేశవరావు ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివాజీ, మాజీ ఎంపీటీసీ జుగాదీరావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామం దిశగా లింగాపూర్

లింగాపూర్ ప్రజాదర్బార్ న్యూస్ మార్చి 31 గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సర్పంచ్ జాదవ్ రాజశేఖర్ ముందుకు సాగుతున్నారు గోపాల్‌పూర్ హాబిటేషన్‌లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, హనుమాన్ మందిర కలశ ప్రతిష్ఠ కార్యక్రమంపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో పారిశుధ్య పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను శుభ్రం చేయించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సర్పంచ్ స్వయంగా పర్యవేక్షణలో కార్మికులతో కలిసి కాలువలను శుభ్రం చేయించడం గమనార్హం. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కోసం చెత్త తొలగింపు, నీటి నిల్వలను నివారించడం వంటి చర్యలు చేపడుతున్నారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ సూచించారు.

# భావోజి జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



కొత్తపల్లి, మండల్ మార్చి 31 (ప్రజా దర్బార్) కొత్తపల్లి మండలం, తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి 4 వ తేదీ వరకు నిర్వహించబడుతున్న ప్రసిద్ధ భావోజి జాతర సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మంగళవారం రోజు జాతర నిర్వహణను సమగ్రంగా పరిశీలించిన ఎస్పీ, పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వేలాది మంది భక్తులు హాజరయ్యే ఈ జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తేరు కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నలుగు దిక్కుల రోప్ పార్టీలు ఏర్పాటు చేయాలని, ముందస్తు బందోబస్తు ప్లాన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్‌లు అమలు చేయబడినట్లు, వాహనాల పార్కింగ్ కోసం వేర్వేరు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతరలో భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి సంఘటనలను అరికట్టేందుకు మఫ్టీలో (సివిల్ డ్రెస్సులో) పోలీసులను మోహరించామని తెలిపారు. అదనంగా, మహిళలు మరియు పిల్లల భద్రత కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు క్యూఆర్టి టీం ఏర్పాటు చేయాలని, జాతర ప్రాంగణంలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, భక్తులు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జాతర సమయంలో ప్రజలు పోలీస్ అధికారులతో సహకరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, ఎస్ బి ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం



జన్నారం, మార్చి 31 (ప్రజాదర్బార్)జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ భక్తాంజనేయ, మహాగణపతి, శివ పంచాయతన స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం హనుమాన్ చిట్టి కమిటీ సభ్యులు, సర్పంచ్ వాసాల నరేష్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సాగింది. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ఆంజనేయ స్వామి భక్తులు ప్రత్యేక హోమాలు, యజ్ఞాలు నిర్వహించి దేవుడికి పూజలు సమర్పించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలో గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీరామ, ఆంజనేయ స్వాములపై భక్తి భావంతో భక్తులు పూజలు నిర్వహిస్తూ వార్షికోత్స వాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు విశేషంగా పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్. ఎంఎస్పీ ఆత్మకూర్ ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం.



ప్రజాదర్బార్ /ఆత్మకూరు ఎస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం గ్రామస్థాయిలో ఉద్యమ బలోపేత నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ గారి సభాధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాతాకుల రాజన్న మాదిగ ఎంఎస్పి సూర్యపేట జిల్లా అధ్యక్షులు ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా కన్వీనర్ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణతో పాటు మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని సాధించుకోవడమే కాకుండా సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల ప్రజల తో పాటు సబ్బండ వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి సాధించిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం నాయకత్వంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఒక చరిత్ర ఉందని తెలియజేస్తూ భవిష్యత్తు ఉద్యమాన్ని ఉద్యమానికి అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మండల కమిటీ సమావేశానికి విచ్చేసిన ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, మందకృష్ణ మాదిగ నూతనంగా ఎన్నిక చేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ ను మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు కనుకుంట్ల వెంకన్న మాదిగ, భద్రాచలం జిల్లా ఇన్చార్జి, ములకలపల్లి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి గంగరాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు పిడమర్తి ఉమేష్ మాదిగ, ఎడవల్లి కార్తీక్ మాదిగ, పెడమర్తి శీను మాదిగ, ఆర్ఎంపిల విష్ణురాజు మాదిగ మొలకలపల్లి మధు మాదిగ, ఇరుగు యాకన్న మాదిగ, ములకలపల్లి విష్ణు మాదిగ,సాయి మాదిగ, మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు 60 డ్యూయల్ డెస్క్ బెంచ్‌ల పంపిణీ

జన్నారం , మార్చి 31( ప్రజాదర్బార్)కరీం నగర్‌కు చెందిన ప్రతిమ ఫౌండేషన్ సౌజన్యంతో బాదంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో భాగంగాఈ రోజు పాఠశాలకు 60 డ్యూయల్ డెస్క్ బెంచ్‌లను పంపిణీ చేశారు. విజయ జగన్నాధ రావు జ్ఞాపకార్థం బోయినపల్లి ఉషారాణి, బోయినపల్లి హరిణి, వాల అశోక్ రావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బెంచ్‌లతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కలుగుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామల్ల. విజయలక్ష్మి –లక్ష్మీరాజం, వీడీసీ చైర్మన్ కాసెట్టి లక్ష్మణ్, వైస్ చైర్మన్ బెడద సత్తయ్య, ప్రధానోపాధ్యాయులు జాడి ప్రభాకర్, సీనియర్ ఉపాధ్యాయుడు విద్యాసాగర్, పంచాయతీ సెక్రటరీ సంతోష్, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, మల్యాల మహేష్, మాజీ ఎంపీటీసీ కాసు వెంకన్న, డీలర్ రమేష్, కాసెట్టి వెంకన్న, కాసెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. దాతలకు గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మాజీ జడ్పిటిసి

మునిపల్లి, మార్చి 31 ( ప్రజాదర్బార్ )మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం నాడు మాజీ జెడ్పిటిసి పైతార మీనాక్షి సాయికుమార్ నాయకుడు నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ప్రజలు వైద్యం చేసుకున్న ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆర్థిక ఇబ్బందులు తోలుతాయని అన్నారు. మండల ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం ఎల్లప్పుడూ పనిచేస్తూనే ఉంటామని అన్నారు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహాయంతో చెక్కులు రావడం జరుగు తుందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ సీనియర్ నాయకులు గౌడిగామా శివ శంకర్సీనియర్ మండల నాయకులు చిట్కుల వెంకటేశం, పరశురాం గౌడ్ , బాగన్న, బక్కన్న , శేఖర్, గొర్రె గట్టు సంగమేశ్వర్‌బొడిశెట్టిపల్లి సంగన్న, సర్పంచులు పెద్దలోడి రాజు,మల్లికార్జున పల్లి మల్లేశం, ఉప సర్పంచులు పెద్దలూడి ప్రేమానందం,గొర్రె గట్టు కీర్తిగ్రామ పార్టీ అధ్యక్షులు,మేతరి మాణే య్య,బొడిశె ట్టిపల్లి దత్తు , నాయకులు ,ఖమ్మం పల్లి సుభాష్ గార్లపల్లి సుల్తాన్, సురేష్, రవి బోయిని రాజు, మునిపల్లి మేతర నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఎంతో ప్రయోజనం మహాలక్ష్మి పథకం: కలెక్టర్




హనుమకొండ ప్రజాదర్బార్ మార్చి31 రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు ?10,000 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి పదివేల కోట్ల రూపాయల మేర ఆదా చేరుకోవడం పై హనుమకొండ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకొని ఆర్థికంగా లాభపడుతున్నారని తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని, అన్ని వర్గాల మహిళలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు, బహుమతులతో సత్కరించారు. వారిలో మల్లికుదుర్ల నుండి హనుమకొండకు ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థిని బి కావ్య, స్వీపర్‌గా పనిచేస్తూ ప్రయాణించే పి భాగ్య, వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే ఎస్ హైమావతి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు రంజనా, ఖమ్మం నుండి వైద్య సేవల కోసం నిత్యం ప్రయాణించే జి రుక్మిణి గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ పుప్పాల అర్పిత గారు, సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# భూసిమెట్టను వణికించిన ఈదురు గాలి



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 31: జైనూర్ మండలంలోని భూసిమెట్ట గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం, ఈదురుగాలి గ్రామాన్ని వణికించింది. ఒక్కసారిగా విరుచుకుపడిన భారీ గాలులు ప్రజలకు భయాందోళన కలిగించాయి.బలమైన ఈదురుగాలుల కారణంగా ఆత్రం రాధబాయి, ఆత్రం సముద్రబాయి ఇళ్ల పైకప్పులు ఎగిరిపడి దూరంగా పంట చేనులో పడిపోయాయి. వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో నిల్వ ఉంచిన బియ్యం,జొన్నలు, తినుబండారాలు,బట్టలు పూర్తిగా తడిసి నష్టపోయాయి. ఒక్క క్షణంలోనే వారి కష్టార్జిత సంపాద్యం దెబ్బతినడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో గ్రామంలో విద్యుత్ తీగలు తెగిపడటంతో కొంతసేపు మొత్తం గ్రామం అంధకారంలో మునిగిపోయింది. ప్రజలు భయంతో ఇళ్లలోనే ఉండిపోయారు.విషయం తెలుసుకున్న జైనూర్ మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు వెంటనే గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకోవాలని జైనూర్ తహసిల్దార్‌కు ఫోన్ ద్వారా సూచించారు. అదేవిధంగా తన వంతుగా ఆర్థిక సాయం అందజేసి బాధితులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంలో సర్పంచులు ఆత్రం సింధు నగేష్,ఆత్రం జాలింషా,మెస్రం భూపతి, నాయకులు మెస్రం అంబాజీ రావు,జిల్లా నాయకులు పెందూర్ ప్రకాష్,మండల నాయకులు హైదర్,ఫిరోజ్ తదితరులున్నారు.

# 36వ వార్డులో ట్రీ పార్క్ ను సందర్శించిన -కౌన్సిలర్ కమ్మరి సునీత భర్త రాము



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 31 (ప్రజా దర్బార్)గద్వాల జిల్లా కేంద్రంలోని 36వ వార్డులోని ట్రీ పార్క్ ను మంగ ళవారం మున్సిపల్ అధికారులు ప్రహని వార్డ్ ఆఫీసర్ తో కలిసి 36వ కౌన్సిలర్ కమ్మరి సునీత భర్త రాము సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పార్కు లో పెరిగిన ముళ్ళ పొదలను,పిచ్చిమొక్కలను జెసిబి ద్వారా తొలగించడం జరి గింది. 36వ వార్డులోని ప్రజ లు కుటుంబ సభ్యులు మరియు పిల్లలతో కలిసి సర దాగా కాసేపు గడిపే విధంగా అన్ని విధాలుగా పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులు పెద్దలకు ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మత్తులు చే యించి కాలనీ వాసు లకు అందు బాటులోకి తీసుకురావాలని ము న్సిపల్ అధికారులను కోరడం జరిగింది. అన్ని వసతులతోఅన్ని సదుపాయాలతో ట్రీ పార్క్ ను సరి కొత్త వసంతులతో అతి త్వరలోనే పూర్తి చేసి మీ ముందుకు రావడం జరు గుతుందని కౌన్సిలర్ కమ్మరి సునీత భర్త రాము తెలి యజే య డం జరిగింది. ఈకార్యక్ర మంలో మున్సిపల్ ఆఫసర్ ప్రహని వార్డ్ ఆఫీసర్ రాఘవేంద్ర మరియు ము న్సిపల్ సిబ్బంది వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ వసతి గృహ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

గద్వాల మార్చ్ 31 ప్రజాదర్బార్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర, బాలికల కళాశాల వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికులకు రెండు సంవత్సరాల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదులోని ప్రజాభవన్ లో నోడల్ ఆఫీసర్ దివ్యకు, మరియు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సన్మా భాను లను కలిసి వినతి పత్రాలు అందజేశారు. గద్వాల జిల్లాలోని ఎస్సీ కళాశాలల వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికులకు రెండు సంవత్సరాల నుండి వేతనాలు విడుదల చేయలేదన్నారు. సాంకేతిక సమస్యల పేరుతో కార్మికులను పస్తులుంచడం సరైనది కాదన్నారు. నెలనెలా సక్రమంగా వేతనాలు అందజేయాలని, వసతి గృహ కార్మికులను ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా కార్మికులను నియమించి పని భారాలు తగ్గించాలని, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే రాష్ట్ర అధికార యంత్రాంగం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సి వసతి గృహ కార్మికులకు పెండింగ్లో ఉన్న రెండు సంవత్సరాల వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ప్రజా భవన్ ఎదురుగా ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకే ప్రభుత్వం కృషి

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31 (ప్రజాదర్బార్): ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో వెంకటేశ్వర బజార్ లోని పద్మశాలీ కమ్యూనిటీ హల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ వైద్యుల సేవల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనికను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ ప్రజలు అందుబాటులో ఉన్న స్పెషాలిటీ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్, స్థానిక కార్పొరేటర్ గద్దె నీరాజరాణి, తహసీల్దార్, ప్రోగ్రాం అధికారి సారంగం, డాక్టర్ మౌనిక, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్.పి.వి టీకా ద్వారా గర్భాశయ క్యాన్సర్ నివారణ

## - డి ఎం హెచ్ ఓ డా. గోపాల రావు



ములుగు,మార్చి 31(ప్రజాదర్బార్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్. గోపాల్ రావు జిల్లా వ్యాధినిరోధక టీకాల నియంత్రణాధికారి డాక్టర్. నాగ అనేష్ తో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మిడ్ లెవెల్,హెల్త్ ప్రొవైడర్స్ ,సూపర్వైజర్లకు' జూమ్ మీటింగ్' నిర్వహించారు.ఈ సమావేశంలో డి ఎమ్ హెచ్ ఓ మాట్లాడుతూ ములుగు జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రేపటి నుండి అనగా 1-4-26 "హ్యూమన్ ప్యాపిలోమా వైరస్- వాక్సినేషన్ డ్రైవ్ "ను ప్రారంభిస్తున్నామని, టిబి ముక్తభారత్ రెండవ ఫేస్ 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. హెచ్. పి. వి టీకా ద్వారా గర్భాశయ క్యాన్సర్ ను నివారించవచ్చునని, జిల్లాలో 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్. పి. వి టీకాను వేసుకోవాలని, ఈ టీకా సురక్షితమైనదని తెలిపారు.గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు 14 సంవత్సరాలు నిండిన బాలికలకు మరియు వారి తల్లిదండ్రులకు హెచ్. పి. వి టీకా ప్రాముఖ్యతను వివరించాలని, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల పరిధిగా 14 సంవత్సరాలు నిండిన బాలికల జాబితాను తయారు చేసి ,దానికి అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకోని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో హెచ్ పి వి వ్యాక్సిన్ ను వెయ్యాలని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ సెకండ్ ఫేస్ కార్యక్రమాన్ని జిల్లాలో ఎంపిక చేయబడిన 20 గ్రామాలలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి తెమడ చెస్ట్ ఎక్స్రే పరీక్షలు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా ఏసింటమాటిక్ కేసులు కూడా నిర్ధారణ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ నాగ అనేష్ మాస్ మీడియా అధికారి సంపత్ డిడిఎం ప్రవీణ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే..



దుబ్బాక మార్చి 31(ప్రజాదర్బార్)సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చికోడు గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు సంఘం ప్రభాకర్ తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మంగళవారం బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. రాజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రభాకర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని ఎమ్మెల్యే ఆయన హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో నాణ్యమైన వేగమంతాలను దర్యాప్తు బాధితుల న్యాయం చేయాలి.:జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి మార్చి 31. ప్రతి కేసులో నాణ్యమైన వేగవంతమైన జాగ్రత్త జరిపి బాధితులకు తరగతిన న్యాయమందించాలని జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ పేర్కొన్నారు.భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు హాజరు పరచాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖావరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజాదర్బార్ / తిరుమలగిరి మార్చి 31 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో జరిగిన దుర్గమ్మ పండుగ సందర్భంగా ముఖ్య అతిదులుగా తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారువిచ్చేసారు. ఈ పండుగ జాతీయ సంస్కృతికి, సామాజిక సౌహార్దానికి సంబంధించి ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ సందర్భంగా, వారు గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు మరియు దేవిని ఆరాధించడం ద్వారా అందరి జీవితాల్లో శాంతి, సఖ్యత ఉండాలని ఆకాంక్షించారు. దుర్గమ్మ పండుగ ఎలా జరుపుకోవాలో, దాని ప్రాధాన్యత మరియు జనసామాన్యానికి ఇచ్చే సందేశంపై వారు ప్రసంగించారు. గ్రామస్తులు మరియు స్థానిక ప్రజలు ఈ వేడుకలో పాల్గొని ఆనందంగా వేడుక జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, ధరవత్ జిమ్మిలాల్, రాఘవాపురం సర్పంచ్ ధరవత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాకలో రూ. 8 లక్షల 43,000/-

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

దుబ్బాక మార్చి 31(ప్రజాదర్బార్)దుబ్బాక మండల పరిధిలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత సహకరించని స్థితిలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం కోసం దరఖాస్తు చేసుకున్న పలువురికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతో మొత్తం 24 మందికి రూ.8 లక్షల 43,000/-రూపాయల పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దుబ్బాక చెరుకు శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. సాయం కోసం దరఖాస్తులు వచ్చిన వెంటనే చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరితగతిన సాయం అందే ఏర్పాటు చేసినట్టు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,దుబ్బాక మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దుబ్బాక పరశురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెట్ల సంజీవ్, మట్ట కిషన్ రెడ్డి, ఆకుల భరత్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, సీనియర్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, కీసర శ్రీనివాస్, 17 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంచర్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ కు " శ్రీ బండారి రాజిరెడ్డి క్యారిడార్" గా నామకరణం

– జీవో ఎంఎస్ నెంబర్ 104కు సంబంధించి హర్షం వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

(ప్రజాదర్బార్/ఉప్పల్ ) ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన " ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ క్యారీడార్ "కు శ్రీ బండారి రాజిరెడ్డి క్యారిడార్" గా నామకరణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 14 కు సంబంధించి ఉప్పల్ ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన తమ అన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఈ నామకరణం చేయడం అభినందనీయం అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇదే విధంగా ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బి ఆర్ ఎస్ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి తీగల తీర్మల్ గౌడ్



దోమకొండ మార్చి 31 ( ప్రజా దర్బార్ )కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పైడిమర్రి ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన స్థానిక రాకేష్– లేఖన ( పూజ)ల వివాహానికి దోమకొండ నాయకులు మాజీ జెడ్పిటిసి తీగల తీర్మల్ గౌడ్ , మాజీ ఎంపీటీసీలు నల్లపు శ్రీనివాస్, శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు షమ్మీ, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో దోమకొండ శంకర్, సందెల అబ్బయ్య ,లింగం, భోలేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలపై ఉక్కుపాదం.. ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి గంజాయి మూలాలపై నజర్.. నేర సమీక్షలో వరంగల్ సీపీ దిశానిర్దేశం

**- కమిషనరేట్ పరిధిలో సీసీ నిఘా.. చోరులు, పేకాట రాయుళ్లపై కఠిన చర్యలు- నేర రహిత సమాజమే లక్ష్యం.. అధికారులకు సీపీ సన్‌ప్రీత్ సింగ్ కీలక సూచనలు**



వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)31మార్చి: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులను మరింత పకడ్బందీగా అమలు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాలలో నిర్వహించిన అధికారుల నేర సమీక్షా సమావేశంలో ఆయన పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, వారెంట్ల అమలు, సిబ్బంది పనితీరును సమగ్రంగా విశ్లేషించారు. అక్రమ ఇసుక రవాణా, గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం దందా, పేకాట, బెట్టింగ్ స్థావరాలను పూర్తిగా నిర్మూలించేలా ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో పటిష్ట చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో నిరంతరం నిఘా పెంచి పేకాట రాయుళ్లపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గంజాయి నియంత్రణలో కేవలం వినియోగదారులను పట్టుకోవడమే కాకుండా, విక్రయాలకు పాల్పడే మూలాలను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని నిర్దేశించారు. చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లు తెరవాలని, నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలతో పాటు ప్రజల భాగస్వామ్యంతో కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్–అలైవ్' కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్న రీతిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాబోయే హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు ప్రణాళికలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత, జనగామ ఏఎస్పీ చేతన్, ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, అదనపు డీసీపీలు ప్రభాకర్, రవి, శ్రీనివాస్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆహ్వానం

రెబ్బెన మార్చి 31:(ప్రజాదర్బార్) రెబ్బెన మండలంలోని జెండాగూడ గ్రామం,మదవాయిగూడ గ్రామపంచాయతీలో జరగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా కుమురంభీం జిల్లా ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ,కాంగ్రెస్ యువ నాయకులు దుర్గం రాజేష్ ను కమిటీ సభ్యులు ఆహ్వానించారు.ఆదివారం ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి,విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కమిటీ సభ్యులు రెబ్బెనలో కలసి కార్యక్రమ వివరాలను వివరించి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రామ్టెంకి ఆనంద్, సభ్యులు కైలాష్, జగజంపుల శంకర్, రామ్టెంకి అఖిల్,కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు దుర్గం మహేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# షాబాద్ మండలంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

చేవెళ్ల,మార్చి 31(ప్రజాదర్బార్ ): గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మల్లారెడ్డి గూడ గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి కింద గుర్తుతెలియని మృతదేహం ఉందని నమ్మదగిన సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు.అనంతరం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ మృతదేహం చేవెళ్ల గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ గదిలో ఉంచినట్లు పోలీసులు తెలిపారు ఎవరికైనా ఆ వ్యక్తి గుర్తుపడితే వెంటనే క్రింది ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.సంప్రదించవలసిన నంబర్లు: 8712663450, 8712568402ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఆధునిక సాంకేతికతను ఉపయోగించి జల చరాలపై వ్యవస్థాత్మక అధ్యయనం చెయ్యాలి

## తెలంగాణ యూనివర్సిటీ సైన్స్ డీన్ ప్రొఫెసర్ సంపత్ కుమార్



దోమకొండ మార్చి 31, ( ప్రజా దర్బార్ ) ఆధునిక సాంకేతికతను ఉపయోగించి జలచరాలపై లోతైన అధ్యయనం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ సైన్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ సంపత్ కుమార్ అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో మంగళవారం జువాలజీ విభాగం ఆధ్వర్యంలో జల చరాల జీవ వైవిధ్యం, వాటి సంరక్షణ, వ్యవస్థాత్మక అధ్యయనం అనే అంశంపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ సంపత్ కుమార్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ వర్క్ షాప్ లో జల చరాల జీవ వైవిధ్యం ,ప్రభావాల గురించి పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు. పర్యావరణ సమతుల్యతలో జల చరాల పాత్ర కూడా ఉంటుందని అన్నారు. కార్యశాలలో పాల్గొన్న సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ: జల చరాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, ఆధునిక పరిశోధనా పద్ధతులు, జీవవైవిధ్యం కాపాడ దానికి తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు ఈ కార్యశాల అవగాహన కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ వైపుగా విద్యార్థులు చర్చల్లో పాల్గొ నాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జువాలోజీ విభాగం హెడ్ డా.ప్రసన్న శీల, అధ్యాపకులు డా.సునీల్, విజయ్ కుమార్, శ్రీకాంత్ వివిధ విభాగాల అధ్యాపకులు డా.ప్రతిజ్ఞ,డా.హరిత, డా.మోహన్ బాబు , డా బాబు , డాక్టర్ ఇంద్రకరణ్ , డా.కనకయ్య, డా.ఆఫ్రీన్, డా.కిషన్ , డా.శ్రీనివాస్, డా.పోతన్న, డా.మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో అంగన్ వాడీ కేంద్రాలకు చెత్తబుట్టల పంపిణీ



దోమకొండ మార్చి 31 (ప్రజా దర్బార్ )గ్రామీణ ప్రాంతాల్లో శుభ్రత, ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా దోమకొండ ఫోర్ట్ ఆ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం దోమకొండ మండల అంగన్వాడి కేంద్రాలకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. నిర్వహించే కార్యక్రమం ద్వారా చిన్నారులలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, చెత్తను సరైన విధంగా పారవేయడం వంటి మంచి అలవాట్లను పెంచడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ సంధర్భముగా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి గణేష్ యాదవ్ గారు మాట్లాడుతూ, "పిల్లల ఆరోగ్యం మన సమాజ భవిష్యత్తుకు మూలస్తంభం. అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉండటం ద్వారా పిల్లలలో మంచి ఆరోగ్య అలవాట్లు ఏర్పడతాయి" అని పేర్కొన్నారు. సూపర్ వైజర్ సుప్రియ, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో ఇంటర్ దరఖాస్తులకు ఆహ్వానం

## - జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి



ములుగు ప్రతినిధి, మార్చి 31(ప్రజాదర్బార్): 2026-27 విద్యా సంవత్సరానికి గాను కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో (యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్) ప్రవేశాల కోసం టి జి ఆర్ జె సి సెట్ ద్వారా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించబడుతుందని దీనికి 2026 ఏప్రిల్ లో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసినటువంటి విద్యార్థినులు అర్హులు మరియు ఆసక్తి ఉన్న విద్యార్థినిలు ఆన్లైన్ దరఖాస్తులు https://tgrjc.cgg.gov.in/TGRJCWEB/ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు సిద్ధార్థ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు కాలం: 16.03.2026 నుండి తేదీ: 15.04.2026 వరకు ఉంటుందని ఆసక్తిగల ములుగు జిల్లా విద్యార్థినిలు కేజీబీవీ విద్యాలయాలలో అడ్మిషన్ల కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సీట్ల పూర్తి వివరాల కోసం జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ బుర్ర రజిత ను 9666294715 నెంబర్ లో సంప్రదించాలని వారు తెలిపారు. కేజీబీవీ ల ద్వారా నాణ్యమైన విద్య:జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ బుర్ర రజిత కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలలో యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ను అనుసరించి విద్యార్థులకు కేజీబీవీ జవహర్ నగర్ యందు నీట్, కేజీబీవీ చల్వాయి యందు ఐఐటి జేఈఈ, కేజీబీవీ తాడ్వాయి యందు క్లాట్ తో పాటుగా పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నూతన భవనాలలో సకల సౌకర్యాల తో పాటు నాణ్యమైన విద్య కేజీబీవీ ల ద్వారా అందించడం జరుగుతుందని సమగ్ర శిక్ష జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ బుర్ర రజిత అన్నారు. సాధారణ కోర్సులతో పాటుగా ఒకేషనల్ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని,అందువల్ల ములుగు జిల్లాలోని 2026 ఏప్రిల్ లో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థులు ఆన్లైన్ ద్వారా ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని వారు అన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక పనుల పరిశీలన



చేవెళ్ల, మార్చి 31(ప్రజాదర్బార్ ): ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారి శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు (డీడీ ఆడిట్) చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల, హస్తేపూర్ గ్రామ పంచాయతీలలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలు, పిపివి, చెత్త వేరు చేసే సెగ్రిగేషన్ షెడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు (ఏడబ్ల్యూసీలు), వెటర్నరీ ఆసుపత్రి, సీసీ రోడ్లు,వీడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనం తదితర పారిశుధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యత, నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించిన వెంకటేశ్వర్లు,అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# నెక్కొండ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

## పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గా ఈదునూరి శివాజీ, నవీన్ ఏకగ్రీవంగాఎన్నిక



నెక్కొండ ప్రజాదర్బార్ మార్చి31 నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన పట్టణ కమిటీ ఎన్నికలను ఎన్నికల ఇంచార్జ్, కన్వీనర్ సభ్యులు కందిక చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా ముఖ్య సలహాదారులు కొంగర సూర్యారావు హాజరై నూతన కమిటీని ప్రకటించారు. 11 మంది కార్యవర్గ సభ్యులతో నూతన పట్టణ కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షులుగా ఈదునూరి శివాజీ, కార్యదర్శిగా ఈదునూరి నవీన్, ఉపాధ్యక్షులుగా కొంగర దినేష్, ఇసంపల్లి అశోక్, గుండె శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా ఈదునూరి వినయ్, ఆకులపెల్లి నరేష్, ఈదునూరి సన్నీ, పట్టణ కోశాధికారిగా కందిక అశోక్, కార్యవర్గ సభ్యులుగా మేర్గు కృష్ణ, సింగం ప్రకాష్, ఈదునూరు సురేష్, ఈదునూరి విజయ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జిల్లా ముఖ్య సలహాదారులు కొంగర సూర్యరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. నెక్కొండ నూతన పట్టణ ఎన్నిక కార్యక్రమంలో కన్వీనర్ కమిటీ సభ్యులు ఈదునూరి వెంకటేశ్వర్లు, పోలిశెట్టి భాను ప్రకాష్, ఐటికాల సంజీవ, ఈదునూరి వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం మాజీ మండల అధ్యక్షులు ఈదునూరి యాకోబ్, సభ్యులు సింగం కళాకర్, అరుణ్, కందిక దేవ, సీనియర్ సభ్యులు కందిక వెంకన్న, కందిక వీరస్వామి, తదితరులు ఉన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.